ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 30-8-2025 సంపుటి : 1 సంచిక :78 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

## అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం

### ఏపీ ఏకైక రాజధాని అమరావతి

*స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై దృష్టి*
*మంత్రి నారా లోకేశ్*
*విశాఖలో ఐసీఏఐ నేషనల్ కాన్ఫరెన్సుకు హాజరు*



ఏపీలో అభివృద్ధి కేంద్రీకరణ తమ లక్ష్య మని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వైజాగ్ కన్వెన్షన్లో ఐసీఏఐ నేషనల్ కాన్ఫరెన్స్ కు ఇవాళ ఆయన హాజరయ్యారు.
ఈ సంద ర్భంగా లోకేశ్ మాట్లాడుతూ ఏపీ ఏకైక రాజ ధానిగా అమరావతి ఉంటుందని, కాకుంటే అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందని తెలిపారు.
పారిశ్రామిక విప్లవం వచ్చిన ప్రతిసారి ఉద్యోగాలు పెరుగుతాయన్నారు. మన ముందు ఏఐ ఒక అవకాశం గా ఉందని తెలిపారు.

# రుషికొండను వినియోగిస్తాం..

### ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా కృషి
### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడి

**మంత్రులతో కలిసి ప్యాలెస్ సందర్శన**



సాధ్యమైనంత త్వరగా రుషికొండపై ఉన్న ప్యాలెస్ను వినియోగంలోకి తీసుకొస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. విశాఖలోని రుషికొండపై ఉన్న భవనాన్ని ఇవాళ ఆయన పరిశీలించారు. ఆయన వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ ఉన్నారు. భవనంలోని బెడ్రూమ్స్, బాత్రూమ్లను ఆయన పరిశీలించారు. గతంలో హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు రూ.7 కోట్ల ఆదాయం వచ్చేదని మంత్రి దుర్గేశ్ తెలిపారు. ప్రస్తుతం నిర్వహణ కింద రూ. కోటి బకాయిలున్నాయని పేర్కొన్నారు. ఎన్జీటీలో కేసు నడు స్తోందని అధికారులు వెల్లడించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది పోతుందని, అందుకు ఇదే నిదర్శనమన్నారు. సంవత్సరానికి రూ.7 కోట్లు రాష్ట్రానికి ఆదాయం వచ్చే రుషికొండపై రూ.కోటి కేవలం కరెంటుకే వెచ్చించే స్థితికి తెచ్చారని విమర్శించారు.

### అసెంబ్లీలో చర్చ జరగాలి...

రుషికొండ భవనంపై అసెంబ్లీలో చర్చ జరగాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్యాలెస్ను అలాగే వదిలేస్తే పాడైపో తుందన్నారు. రుషికొండ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా పరిశీలించాలని సూచించారు. నిర్మాణం పూర్తయింది కనుక వినియోగిస్తే మంచిదని అభిప్రాయప డ్డారు. రూ.450 కోట్లు వెచ్చించి నిర్మించినందున, అందుకు తగినట్లుగా వచ్చే ఆదాయ మార్గాన్ని వెతకాలన్నారు. దీని ద్వారా టూరిజానికి ఆదాయం రావాలని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఈ ప్యాలెస్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని తెలుగుదేశం, జనసేన పార్టీలు గతంలో ఆరోపణలు చేశాయి.

## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో షాక్



పల్నాడు జిల్లా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి, ఆయనసోదరుడు వెంకట్రామిరెడ్డికి హైకోర్టులో ఊహించని షాక్ తగిలింది. వెల్దుర్తి మండలం గుండ్లపా డుకు చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు జంట హత్యల కేసు పిన్నెల్లి సోద రులపై నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసును సవాలు చేస్తూ పిన్నెల్లి సోదరులు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. వారి పిటిషన్పై విచారణ చేపట్టి.. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఆ పిటిష న్లను కొట్టివేస్తూ తీర్పును వెలువరిచింది.



## ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీంలో ఊరట

### ఓఎంసీ కేసులో హైకోర్టు ఆదేశాలపై స్టే
### మరోసారి వాదనలు వినాలని హైకోర్టుకు సూచన

ఓబుళాపురం మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. శ్రీలక్ష్మి డిశ్చార్జి పిటిషన్ ను గతంలో కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్స్ పై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఓబుళాపురం కేసు నుంచి తప్పిం చాలంటూ శ్రీలక్ష్మి గతంలో హైకోర్టులో డిశ్చార్జి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై విచారణ జరిపిన జస్టిస్ కె.లక్ష్మణ్.. సీబీఐ ఆరోపణల్లో ప్రాథమిక ఆధారాలున్నందున కేసును కొట్టివేయలేమని శ్రీలక్ష్మి పిటిషన్ ను కొట్టివేసింది. అలాగే సీబీఐ అభియోగాలపై సీబీఐ కోర్టులోనే విచారణ ఎదుర్కొని నిరూపించుకోవాలని న్యాయస్థానం పేర్కొంది. హైకోర్టు ఆదేశాలపై శ్రీలక్ష్మి సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా ఏపీ

### రాష్ట్రంలో 50 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఫుడ్ ప్రాసెసింగ్

*ఫుడ్, సీఫుడ్‌ప్రాసెసింగ్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖలో జరుగుతున్న ఇండియా ఫుడ్ మ్యానుఫాక్చరింగ్‌సమ్మిట్‌కు ఇవాళ ఆయన హాజరయ్యారు. ఫుడ్‌ప్రాసెసింగ్, బేవరేజెస్, ఆక్వా రంగాల్లో ప్రభుత్వ విధానాలను చంద్రబాబు వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్‌ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఉన్నాయన్నారు. ఈజ్‌ఆఫ్‌డూయింగ్‌బిజినెస్ లో ప్రథమ స్థానంలో ఉన్నామని చెప్పారు. మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖ ఖ్యాతి గడించిందన్నారు. విశాఖ ప్రజలు క్రమశిక్షణగా ఉంటారని తెలిపారు. ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ అని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 85శాతం రిజర్వాయర్లు నిండాయని చెప్పారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు తెలిపారు.*


### రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా రాష్ట్రానికి పేరు
### ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ
### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
### వైజాగ్‌లో ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు హాజరు

#### ఆక్వా, కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రథమస్థానం

ఫుడ్‌ప్రాసెసింగ్‌రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీ 50 బిలియన్‌డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగి ఉందన్నారు. వ్యవసాయం నుంచి 35 శాతం జీఎస్డీపీ వచ్చే రాష్ట్రం మనది మాత్రమేనన్నారు. హార్టికల్చర్, లైవ్‌స్టాక్, ఆక్వా కల్చర్‌రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం రాష్ట్రం నుంచే ఉంటాయన్నారు. ఇక్కడ 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్‌సాగవుతోందని చెప్పారు. రైస్ బౌల్‌ఆఫ్ ఇండియాగా ఏపీ ప్రసిద్ధిగాంచిదన్నారు. అదేవిధంగా ఆక్వా, కోడిగుడ్ల ఉత్పత్తిలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. ఏపీలో కోల్డ్‌స్టోరేజీల సామర్థ్యం 17 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని పేర్కొన్నారు.


#### పెట్టుబడులు పెట్టండి


తొలినాళ్లలో తాను సెల్‌ఫోన్‌గురించి మాట్లాడుతుంటే అంతా విమర్శించారని చంద్రబాబు తెలిపారు. నేడు భార్యాభర్తలు ఒకరినొకరు విడిచి ఉండగలరేమో కానీ సెల్‌ఫోన్‌ను విడిచి ఉండలేరని చలోక్తులు విసిరారు. సెల్‌ఫోన్ ఇప్పుడు నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. ఏపీలో పెట్టుబడులను పెట్టేందుకు ముందుకురావాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఏపీలో ప్రోత్సాహాలు కల్పించే బాధ్యత తనదని చంద్రబాబు భరోసా ఇచ్చారు.




# సంపాదకీయం

## డబ్బు ఆడిస్తున్న ఇండో పాక్ క్రికెట్






‘రక్తమూ, నీరూ కలిసి ప్రవహించవు’ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పహల్గాం ఉగ్ర దాడి వెన్వెంటనే ఆరు దశాబ్దాల సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ పాకిస్థాన్‌కు చేసిన హెచ్చరిక అది. రక్తం నీటితో కలిసి ప్రవహించక పోవచ్చుగానీ అది...‘రక్తమూ, నీరూ కలిసి ప్రవహించవు’ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పహల్గాం ఉగ్ర దాడి వెన్వెంటనే ఆరు దశాబ్దాల సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ పాకిస్థాన్‌కు చేసిన హెచ్చరిక అది. రక్తం నీటితో కలిసి ప్రవహించక పోవచ్చుగానీ అది తప్పకుండా క్రికెట్ క్రీడతో కలిసి కచ్చితంగా ప్రవహిస్తుంది. మరో పక్షం రోజుల్లో ఆసియా కప్ క్రికెట్ ప్రారంభమవనున్నది. క్రికెట్ అభిమానులు అందరూ మరీ ముఖ్యంగా భారత్%-%పాక్ క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌లకు మోదీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్‌లు ద్వైపాక్షిక సంబంధాలు, బహుళ పాక్షిక ఈవెంట్స్ మధ్య ఒక విలక్షణ వ్యత్యాసాన్ని కల్పిస్తాయని ప్రధానమంత్రి అన్నారు. అంతేకాకుండా అవి అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల ఆతిథేయిగా భారత్‌ను ఎక్కువగా ఇష్టపడేట్టు కూడా చేస్తాయని ఆయన అన్నారు.మోదీ ప్రభుత్వం సూత్రబద్ధంగా 2012 నుంచి అనుసరిస్తున్న అలిఖిత మార్గదర్శక సూత్రాలకే అంటిపెట్టుకుని ఉన్నది: ఆనాటి నుంచి భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లో ఆడుతున్నవి మాత్రమే. భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రీడా సంబంధాలు సుదృఢమవ్వాలని సుదీర్ఘకాలంగా ఆకాంక్షిస్తున్న క్రికెట్ అభిమానిగా ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ పట్ల ప్రభుత్వ వైఖరిని ఎటువంటి ఆక్షేపణ లేకుండా స్వాగతిస్తున్నాను. ఈ విశాల ఉపఖండాన్ని క్రికెట్ ఏకం చేస్తున్నది. భిన్న వర్గాల ప్రజల మధ్య స్నేహ బంధాలను నిర్మిస్తోంది. ప్రజల మధ్య స్నేహసేతువులను నిర్మించేవి, నిర్మించగలిగేవి ఆటలే కదూ? క్రికెట్ అభిమానిగా నా మధుర జ్ఞాపకాలలో ముఖ్యమైనవి భారత్%-%పాకిస్థాన్ మ్యాచ్‌లే. కోట్లా స్టేడియంలో అనిల్ కుంబ్లే పది వికెట్లు తీసుకోవడం, 2003 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో సచిన్ టెండూల్కర్ అనితర సాధ్యమైన బ్యాటింగ్ నుంచి షార్జాలో జావేద్ మియాందాద్ చివరి బంతి ఆరు పరుగులు దాకా, ఇండో%-%పాక్ క్రికెట్ వీక్షకులలో అంతిమ భావోద్వేగ ఆశా నిరాశలను ప్రస్ఫుటీకరిస్తుంది. ఆ ఉద్విగ్నతలలో కలహాశీల గత, వర్తమాన చరిత్రలు బంధితమవుతాయి. ఒక ఇమ్రాన్ ఖాన్, ఒక సునీల్ గవాస్కర్ మధ్య, ఒక షోయబ్ అఖ్తర్, వీరేంద్ర సెహ్వాగ్ మధ్య పోటాపోటీ ఆట క్రికెట్ సౌందర్యాన్ని కళ్లకు గట్టిస్తుంది. ఆ ప్రామాణిక క్రీడా నైపుణ్య ప్రభావం ఆటస్థలం ఆవల కూడా అమితంగా ఉంటుంది.అయితే ఇప్పుడు ఆసియా కప్ క్రికెట్ రేకెత్తిస్తున్న భావోద్వేగాలు భిన్నమైనవి. కేవలం రెండు నెలల క్రితమే సంభావ్య అణుయుద్ధం అంచుల నుంచి వెనక్కి వెళ్లిన రెండు దేశాల క్రికెట్ టీమ్‌ల మధ్య జరగనున్న మ్యాచ్ ఇది. పహల్గాంలో సంభవించింది మాటల్లో చెప్పలేని రాక్షస చర్య. ఆసేతు హిమాచలం సకల భారతీయులను కలవరపెట్టిన దురాగతమది. అయినప్పటికీ పాకిస్థాన్ సైనిక రాజ్యం ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాము స్వయంగా ప్రోత్సహించిన ఉగ్రవాదం సృష్టించిన మహా బీభత్సానికి ఆ సైనిక రాజ్యం ఎలాంటి బాధ్యత తీసుకోవడానికి సుముఖత చూపలేదు. సామాన్య భారత పౌరులపై జరిగిన ఆ దాడిని ‘తప్పుడు జెండా చర్య’ (ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్ %-% నిజమైన బాధ్యులను దాచిపెట్టి మరొక పార్టీ లేదా సంస్థపై నిందమోపే ఉద్దేశంతో నిర్వహించే రహస్య చర్య)గా అభివర్ణించేందుకు ఒక మోరటు ప్రయత్నం జరిగింది. ఉగ్రవాద సంస్థ లష్కర్ ప్రేరిత ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ క్రూరత్వాన్ని యథావిధిగా కప్పిపుచ్చారు. పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారత్ న్యాయబద్ధమైన ఆందోళనలను కనీస మాత్రంగానైనా అంగీకరించేందుకు కూడా తిరస్కరించడం జరిగింది. పహల్గాం ఘటనకు కొన్ని వారాల ముందు ద్విజాతి సిద్ధాంతాన్ని సంపూర్ణంగా సమర్థించిన పాక్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ భారత్ పట్ల విషం చిమ్మడాన్ని కొనసాగిస్తూ ఉండగానే ఆయనకు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించారు.ద్రోహ బుద్ధితో వ్యవహరించే పాక్ సైనిక%-%రాజ్యం కుట్రలు, కుతంత్రాలకు అంతర్జాతీయ క్రికెటర్లు ఎలా స్పందించాలి? ‘వెయ్యి గాయాల’తో భారత్ రక్తమోడేలా చేసేందుకు ప్రయత్నిస్తున్న రాజకీయ వ్యవస్థ అనాగరికత నుంచి స్ఫూర్తిదాయక క్రీడ క్రికెట్ విలక్షణత, స్వచ్ఛతను సంరక్షించడం సాధ్యమవుతుందా? సూత్రప్రాయంగా సాధ్యమే, వాస్తవంగా అయితే కానేకాదు. పహల్గాం దాడి తరువాత భారత ప్రజలకు సంఘీభావం, సహానుభూతి తెలుపుతూ పాకిస్థాన్ క్రికెట్ సమాజం నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. చేయకపోగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీది రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆ ఉగ్రవాద దాడికి భారత సైన్యానిదే బాధ్యత అని ఆరోపించారు. ఇటువంటి నిందారోపణ చేసింది ఆయన ఒక్కరే కాదు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ షాబాద్ షరీఫ్, ప్రభుత్వంలో మంత్రి కూడా అయిన మోహిసిన్ నఖ్వీ ఏమన్నారో చూడండి: ‘పాకిస్థాన్ అణ్వాయుధ రాజ్యం. మాతో క్రికెట్ ఆడేందుకు తిరస్కరించే ధైర్యం భారత్‌కు లేదు. అలా తిరస్కరిస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో వారికి తెలుసు’.న్యూఢిల్లీ పట్ల పాకిస్థాన్ పాలనా వ్యవస్థలో ఎంత విరోధ భావం ఉన్నదో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ విద్వేష ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి. సరే, మన దేశంలోనూ పాకిస్థాన్ పట్ల ఒంటికాలిపై లేచి ఆగ్రహోదగ్రులయ్యేవారు చాలా మంది ఉన్నారు. పాకిస్థాన్‌ను శాశ్వతంగా నిర్మూలించాలని వారు తరచు యుద్ధోన్మాద ప్రేలాపనలు పేలుతుంటారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో వాఘాకు ఆవల, ఈవల మీడియా నిష్పాక్షికంగా వ్యవహరించ లేదు. భారతీయ మీడియా అయితే కొంచెం ఎక్కువ కలహాశీలంగా వ్యవహరించింది కూడా. సంస్థాగతమైన ప్రవర్తనా నియమావళి పూర్తిగా కూలిపోయింది. న్యూస్ యాంకర్ల ప్రదర్శనాత్మక జాతీయవాదం ఇప్పుడు న్యూస్ టీవీ వ్యాకరణంలో అంతర్భాగమై పోయింది.

ఇటువంటి పరిస్థితులలో ఇండో%-%పాక్ క్రికెట్ మ్యాచ్ ఇరు దేశాల ప్రజలకు ఉపశమనం కలిగిస్తుందా? స్నేహాన్ని కుసుమింప చేస్తుందా? అలా జరిగేందుకు ఆస్కారం లేదు. రాజకీయ, మీడియా వర్గాల సంకుచిత వైఖరులు అటువంటి శుభస్కర పరిస్థితులను అనుమతించవు. 2004లో నేను పాకిస్థాన్‌లో పర్యటించాను. ఒక టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్‌ను భారత్ ప్రప్రథమంగా ఓడించిన సందర్భమది. అయినా భారతీయ క్రికెటర్ల పట్ల పాకిస్థానీయులు ఎనలేని సుహృద్భావాన్ని చూపారు. అపూర్వ గౌరవ మర్యాదలు చేశారు. ప్రజల స్థాయిలో వర్ధిల్లే సంబంధాలు ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయో పాకిస్థానీయుల నడవడి స్పష్టం చేసింది. భారత్ పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుపడతాయనే ఆశాభావం మిణుకుమన్నది. లాహోర్‌లో ఒక సాయంత్రం నన్ను క్రికెట్ అభిమానులు చుట్టుముట్టారు.

# అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం

ఏపీలో అభివృద్ధి కేంద్రీకరణ తమ లక్ష్య మని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వైజాగ్ కన్వెన్షన్లో ఐసీఏఐ నేషనల్ కాన్ఫరెన్స్ కు ఇవాళ ఆయన హాజరయ్యారు. ఈ సంద ర్భంగా లోకేశ్ మాట్లాడుతూ ఏపీ ఏకైక రాజ ధానిగా అమరావతి ఉంటుందని, కాకుంటే అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందని తెలి పారు. పారిశ్రామిక విప్లవం వచ్చిన ప్రతిసారి ఉద్యోగాలు పెరుగుతాయన్నారు. మన ముందు ఏఐ ఒక అవకాశం గా ఉందని తెలిపారు.తమ ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై దృష్టి పెట్టిందని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కాబోతుందని తెలిపారు. ఏపీ యువత దేశా నికే కాదు ప్రపంచానికే సేవలందించాలని కోరారు. ఏపీని 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న ఏసీల్లో 50 శాతం ఏపీ నుంచి తయారవుతు న్నాయని గుర్తు చేశారు. ప్రకాశం జిల్లాను కంప్రెస్ బయోగ్యాస్ క్యాపిటల్గా, అనంత పురం జిల్లాను ఆటోమోటివ్ క్యాపిటల్గా తయారు చేస్తామని వెల్లడించారు. కర్నూలు జిల్లాను పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిలో క్యాపిటల్ గా మారుస్తామన్నారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలను కడప, చిత్తూరులో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్ర అద్భుతంగా అభివృద్ధి చెందబో తుందని, అన్ని రంగాల్లో ఏపీని ప్రథమస్థా నంలో ఉంచాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ప్రతి సంక్షోభం ఒక అవకాశమని, దేశంలో నాలా చట్టాన్ని రద్దు చేసిన తొలి రాష్ట్రం ఏపీనేనని తెలిపారు.- విశాఖలో ప్రజాదర్బార్- వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ నగరానికి వచ్చిన లోకేశ్ ఈ ఉదయం పార్టీ కార్యాలయంలో 68వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆయన్ను కలిసేందుకు ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు.వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ప్రతిఒక్క రిని ఆప్యాయంగా పలకరించిన లోకేశ్ వారి విన తులను పరిశీలించారు. సమస్యల పరిష్కారా నికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫొటోలు దిగారు.

# ఫ్రీ బస్సు పథకంపై వైసీపీ కొత్త కుట్ర..!

అధికారం పోవడంతో ఆగమాగం అయిపోతున్న వైసీపీ నేతలు.. నిత్యం ఏదోరకంగా కుట్రలకు తెర లేపుతున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు స్కీమ్‌ను సైతం నిర్వీర్యం చేసేలా కుట్రలకు తెరలేపారు వైసీపీ నాయకులు. ప్రయాణికుల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందంటూ వైసీపీ కుట్రలు చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ ఊదరగొట్టిన చంద్రబాబు ప్రభుత్వం.. తగినన్ని బస్సులను కేటాయించడం లేదంటూ అసత్య ప్రచారాలు చేస్తోంది. మొదటి నుంచి అసత్యాలనే నమ్ముకున్న వైసీపీ నేతలు.. స్త్రీ శక్తి పథకంపైనా అసత్యారోపణలు చేస్తోంది. సోషల్ మీడియాతో ఇష్టమొచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.విశాఖపట్నంలో కుర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న బస్సులో 99 మంది మహిళలతో కలిపి మొత్తం 130 మంది




ప్రయాణించారంటూ వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అంతేకాదు.. ఓవర్ లోడ్ కారణంగా బస్సులో మంటలు అంటూ సొంత కవిత్వాలు అల్లేస్తున్నారు. ఏదైనా జరగరానిది జరిగి ఉంటే ఎవరు బాధ్యులు అంటూ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారు.

వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా 11,448 బస్సులలో 8,458 సర్వీసులను మహిళల ఉచిత ప్రయాణానికి కేటాయించింది కూటమి సర్కార్. అంటే 74 శాతం బస్సులను ఉచిత ప్రయాణానికే కేటాయించారు. ఇంత భారీ స్థాయిలో బస్సులు కేటాయించినప్పటికీ.. వైసీపీ శ్రేణులు మాత్రం స్త్రీ శక్తి పథకంపై తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారు. అసలు బస్సులే కేటాయించలేదంటూ సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేస్తున్నారు.

వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలపై కూటమి పార్టీల నేతలు సైతం తీవ్రంగా స్పందిస్తున్నారు. వైసీపీ మొదటి నుంచి అసత్య ప్రచారాలకు కేరాఫ్ అని అన్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించొద్దని సూచిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు కూటమి పార్టీల నేతలు చెబుతున్నారు.

# బీసీసీఐలో కీలక మార్పులు.. కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా

భారత క్రికెట్‌లో మరో కీలక మార్పు చోటు చేసుకుంది. బీసీసీఐ అధ్యక్ష పదవికి రోజర్ బిన్నీ తప్పుకోవడంతో, ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు.భారత క్రికెట్ బీసీసీఐ అధ్యక్ష పదవిలో కీలక మార్పు చోటు చేసుకుంది. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా సేవలందించిన రోజర్ బిన్నీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో, బోర్డు ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మార్పు తాత్కాలికమే అయినప్పటికి, సెప్టెంబర్‌లో బీసీసీఐ ఎన్నికలు జరగనున్నాయి. అప్పటివరకు శుక్లా ఈ బాధ్యతలను నిర్వహిస్తారని ఓ నివేదిక తెలిపింది.

### గతంలో శుక్లా..

రాజీవ్ శుక్లా ఇంతకు ముందు కూడా భారత క్రికెట్‌లో కీలక పాత్రలు పోషించారు. 2015లో ఐపీఎల్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2020 డిసెంబర్‌లో బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఇప్పుడు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోవడం ఆయనకు కొత్తేమీ కాదు. శుక్లా అనుభవం, నాయకత్వం బీసీసీఐకి ఈ ఎన్నికల సమయంలో ఎంతగానో ఉపయోగపడనుంది.

### రోజర్ బిన్నీ మళ్లీ అధ్యక్షుడవుతారా?

రోజర్ బిన్నీ రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కలిగి ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే, ఆయన మళ్లీ అధ్యక్షుడిగా తిరిగి రావచ్చు. ఒకవేళ గెలవకపోతే, కొత్త అధ్యక్షుడు బాధ్యతలు చేపడతారు. ఇటీవల జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా అధికారికంగా నియమితులయ్యారని ఓ నివేదిక తెలిపింది. ఈ సమావేశంలో మరో కీలక అంశం కూడా చర్చకు వచ్చింది. టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్‌ను గుర్తించడం. డ్రీమ్11




ఇటీవల స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడంతో ఏ కంపెనీని ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

### కొత్త నిబంధనలు, నియమాలు

ఇటీవల పార్లమెంట్‌లో కొత్త నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్ ఆమోదం పొందింది. కానీ, ఇది అమల్లోకి రావడానికి ఇంకా నాలుగైదు నెలల సమయం పడుతుంది. అప్పటివరకు బీసీసీఐ ప్రస్తుత రాజ్యాంగం ప్రకారమే పనిచేస్తుంది. ఈ రాజ్యాంగం సుప్రీంకోర్టు ఆమోదించిన లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా రూపొందించబడింది.

అందుకే, రాబోయే వార్షిక సాధారణ సభ, ఎన్నికలు ప్రస్తుత నిబంధనల ప్రకారమే జరుగుతాయి. లోధా కమిటీ రూల్స్ ప్రకారం, బీసీసీఐ అధికారుల వయస్సు పరిమితి 70 సంవత్సరాలు. కొత్త చట్టం అమలులోకి వచ్చాక 70 నుంచి 75 సంవత్సరాల వయస్సు ఉన్నవారు కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయవచ్చు.

# పర్యాటకులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు

విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని గత పాలకులు చెబితే అవసరం లేదని మీరు తీర్పిచ్చారంటూ ప్రజలనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారులపై గుంతలు పెట్టిన పాలకులు.. వాటిల్లోనే కొట్టుకు పోయారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో డబుల్ డెక్కర్ బస్సులను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భారత్‌కు టెక్నాలజీ హబ్‌గా విశాఖపట్నం నగరం ఎదుగుతోందన్నారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు.విశాఖపట్నంలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తామని.. ఈ కేబుల్ ద్వారా ఈ నగరంతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతుందని తెలిపారు. అలాగే మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ఎంపికైందని గుర్తు చేశారు. ఈ విశాఖ నగరం.. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ పడుతోందని వివరించారు. విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని.. ఇది మనమంతా గర్వపడే అంశమని ఆయన పేర్కొన్నారు. ఇక ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రూ.250




రూపాయలకే 24 గంటల పాటు ఈ టికెట్టు వర్తించేలా ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. పర్యాటకులంతా పర్యావరణ హితంగా వ్యవహరించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మన తీరప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రజలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్‌లు నిర్వహించేందుకు సహకరించాలంటూ పౌరులకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ బస్సులు నడవనున్నాయి. ఆర్కే బీచ్ నుంచి తోట్లకొండ వరకు బీచ్ రోడ్డులో ఈ బస్సులు తిరగనున్నాయి. మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ప్రయాణించనున్నాయి. 24 గంటల పాటు ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500గా నిర్ణయించారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం అందులో సగం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.

# పోలీసుల దిగ్బంధంలో కావలి బృందావనం కాలనీ నుంచి బైపాస్ వరకు. అణువు అణువున తనిఖీలు. అర్థం కాని ప్రజానీకం.

**కావలి గాయత్రి వార్తలు:**
కావలి పట్టణము నియోజకవర్గంలో ఈరోజు ఏం జరుగుతుందో అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారు ఎందుకంటే ఇటీవల ప్రస్తుత కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పై డ్రోన్ రెక్కి నిర్వహించిన విషయంపై హత్యాయత్నం కేసును నమోదు చేయడం జరిగింది. అనంతరం వైసిపి, టిడిపి పార్టీల మధ్య ఆధిపత్యం పోరుతో ఒకరిపై ఒకరు విమర్శ, ప్రతి విమర్శ చేసుకోవడం ,ఆ విమర్శల్లో వారు మాట్లాడే భాషను ప్రజల్లోకి వెళితే ఏమి జరుగుతుందో అన్న ఆందోళన వ్యక్తం అవుతుంది. అయితే శుక్రవారం నెల్లూరు జిల్లా వైసీపీ నాయకులు కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి పరామర్శించేందుకు జిల్లా వైసీపీ



యంత్రాంగం బయలుదేరి వచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే శాంతి భద్రతల ను పసిగట్టిన పోలీస్ యంత్రాంగం అక్కడ ఏమి జరుగుతుందో ఆందోళనలో ముందుగానే శుక్రవారం ఉదయం 8 గంటల నుండి పోలీస్ పహారా లో కావలి బృందావనం కాలనీ నుండి బైపాస్ వరకు ఉమ్మరంగా తనిఖీలు నిర్వహించి, ఆ ప్రాంతాన్ని పోలీసులు స్వాధీనంలో ఉంచుకున్నారు. ఎక్కడ కూడా వైసిపి నాయకులను మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ఇంట్లోకి వెళ్లకుండా ఉండేందుకు ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం సఫలం అయింది. అయితే కొంత సమయంలో వైసీపీ నాయకులు కొంతమంది ఎస్సై సుమన్ తో వాగి ద్యానికి దిగినప్పటికీ, పరిస్థితులు చేయి దాటిపోతుంది అని తెలుసుకున్న ఎస్సై సుమన్, రూరల్ సిఐ పాపారావు మరియు టూ టౌన్ సి గిరిబాబును అక్కడికి చరవాణి ద్వారా రప్పించడం వారు వైసీపీ నాయకులు కార్యకర్తలతో సర్ది చెప్పడంతో అక్కడ పరిస్థితి సామరస్యంగా జరిగినది. అనంతరం వైసిపి నాయకులు కార్యకర్తలు మాట్లాడడం, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ లే-అవుట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ అవకాశాన్ని వినియోగించు కోవాల్సిందిగా కావలి ప్రజానీకాన్ని కోరిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ..

**కావలి : గాయత్రి వార్తలు**



నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లతో కలిసి జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవ సమితి కమిటీ నిర్వాహణ సభ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
వినాయకచవితి శుభసందర్భంగా ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి ఆగస్టు 10 విజయవాడలోని మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు అధ్యక్షతన గణేష్ ఉత్సవ సమితి అనే సంస్థను ప్రారంభించడం జరిగింది. ఈ రోజు తిరుపతి జిల్లాలోని ఆర్.ఎస్.ఎస్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్తు వారికి ప్రభుత్వం తరపు నుండి అన్ని రకాల పర్మిషన్లు అందించడం, వారికి ఎటువంటి ఇబ్బందులు ఆటంకాలు ఎదురైతే సంస్థ ద్వారా పరిష్కరించడం ఈ సమావేశంలో జిల్లాల వారీగా మరియు మండలాల వారీగా కమిటీలు నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ సమావేశంలో గణేష్ ఉత్సవ సమితి యొక్క నియమాలు నిబంధనలు ఏ విధంగా పని చేయాలి అనేటువంటి ప్రణాళికను కరపత్రాల ద్వారా రాష్ట్ర



కమిటీ వారు అందించి అందులో పొందుపరిచిన నియమాల గురించి వివరించారు. కరపత్రాలతో పాటు గణేష్ ఉత్సవ సమితి కండువలు మరియు జెండాలను కమిటీ సభ్యులకు అందించి వీటిని వారి యొక్క మండలాల్లో మరియు గ్రామాలలో గణేష్ మండపం యొక్క నిర్వాహకులకు అందించి ఈ యొక్క గణేష్ ఉత్సవ సమితి గురించి వారికి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి, గ్రామాలలోని కమిటీ సభ్యులు సుమన్ గారిచే పలు



వినాయక మండపాలలో గణేష్ ఉత్సవ సమితి కండువాలు మరియు జెండాలు కరపత్రాలు అందించి వారికి ఈ యొక్క సమస్త గురించి వివరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అధ్యక్షులు డా. సిర్పూర్ కర్ దత్తాత్రేయ రావు, ఉపాధ్యక్షులు శ్రీ కీర్తి వెంకయ్య, కోటా సునీల్ కుమార్, వజ్రవేలు వెంకటేష్, కార్యదర్శి కుమారస్వామి, సుమన్, మరియు సమితి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు...

## నారాయణ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**
శ్రీకాళహస్తి పట్టణంలోని నారాయణ పాఠశాల నందు ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి ఆటలు చాలా ముఖ్యమని, చదువుతో పాటు క్రమశిక్షణ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే పాఠశాలలో విద్యార్థులతో ఆటల పోటీలు నిర్వహించి, అందులో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ ఇచ్చి అభినందించారు. అదేవిదంగా ఏ.జి.యం శ్రీనివాసులు మరియు ఆర్.ఐ కిరణ్ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం నందు శివపార్వతి,లత, సురేష్ కేదర్ కుమార్,మరియు దేశయ్య పాల్గొనన్నారు.

# భక్తులకు, వాహన చోదకులకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి.

**– కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి, గాయత్రి వార్తలు:**
అలిపిరి, రుయా పరిసర ప్రాంతాల్లో వాహన చోదకులకు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులు మేరకు శుక్రవారం రుయా హాస్పిటల్ నుండి అలిపిరి, జూ పార్కు మార్గంలో పుట్ పాత్, రోడ్ల పైన ఉన్న తోపుడు బండ్లు, పసుపు – కుంకుమ వ్యాపారాలను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అక్కడ వ్యాపారం చేస్తున్న వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి వద్ద తోపుడు బండ్లు, టిఫిన్ షాపులు, పసుపు – కుంకుమ అమ్మేవారు పుట్ పాత్ లు, రోడ్లు.పై వ్యాపారాలు చేయడం నడిచే వెళ్ళే వారు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారనే పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుని వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించాలని అన్నారు. వ్యాపారస్థులకు ప్రత్యేకంగా వెండింగ్ జోన్ ఏర్పాటు చేసి అక్కడ వ్యాపారాలు చేసుకునేలా చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని అన్నారు. ఆదిశగా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.



కమిషనర్ వెంట డి.ఈ. మధు, ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## వైయస్ జగన్‌ను కలిసిన షేక్ సిరాజ్ బాషా

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు –**
చెన్నై నగరంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సోదరుడైన సునీల్ రెడ్డి కుమారుడి యొక్క నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ షేక్ సిరాజ్



బాషా జగన్మోహన్ రెడ్డిని కలసి, శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు అందరూ, జగన్మోహన్ రెడ్డితో పరస్పరం సాదరంగా పలకరించుకుని, పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన అంశాలపై విశేషంగా చర్చించారు. ఈ వేడుకలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాఎబత్తల హరిప్రసాద్, రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్. గంగాధరం యాదవ్, మరియు ఇలియాజ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# తిరుమలలో ఘన వ్యర్థాల నిర్వహణపై టీటీడీ ఈవో సమీక్ష

**తిరుమల, గాయత్రి వార్తలు**
తిరుమలలో ఘనవ్యర్థాల నిర్వహణపై టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను ఉపయోగించి బయో గ్యాస్, ఎరువులు తయారు చేయడం కోసం టీటీడీ ఐఓసీఎల్ భాగస్వామ్యంతో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విభజన అవసరం లేకుండా ఏవిధంగా వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు



చేయగలమో అలాంటి పద్ధతులను అన్వేషించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ శాస్త్రవేత్త పద్మశ్రీ శరద్ ఖలే, బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేయడం పర్యావరణ అనుకూల పరిష్కారం అని పేర్కొన్నారు. త్వరలో టీటీడీకి అనువైన ప్రణాళికను అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కూరగాయల వ్యర్థాలతో ఇళ్లలోనే సేంద్రీయ ఎరువులు తయారీ విధానాన్ని ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, ఈఈ సుధాకర్, డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్, శాస్త్రవేత్తలు సందీప్ అసోలేకర్, బౌ నిపుర్తే తదితరులుపాల్గొన్నారు

## క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ జాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జేబీ కళాశాల బృందం.



**కావలి గాయత్రిన్యూస్:**



కావలి పట్టణంలో స్థానిక జవహర్ భారతి కళాశాల ప్రాంగణంలో శనివారం మేజర్ జాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవం గా ప్రకటించడం జరిగినది కావున జాతీయ క్రీడాకారులు వారి క్రీడా నైపుణ్యాలను జ్ఞాపకం చేసుకునేందుకు భారత జాతీయ క్రీడా దినం జరుపుకోవడం ప్రతి సంవత్సరం ఆయన వాయితిగా ఉంది. అందులో భాగంగానే శనివారం జాతీయ క్రీడా దినాన్ని కి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం నాయుడు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై, చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఇటువంటి వారిని జ్ఞాపకం చేసుకోవడం మనకు ఎంతో గర్వకారణం అన, వారి అడుగుజాడల్లో యువత ప్రస్తుతం నడవాలని క్రీడలను వలన శారీరిక దృఢత్వం పెరిగి తద్వారా ఆరోగ్యంగా ఉండడానికి కూడా ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో పలువురు కళాశాల క్రీడాకారులు మరియు వాకర్స్ పాల్గొన్నారు.

# తెలుగు వెలగాలి తెలుగు నేల వర్ధిల్లాలి : డా.యం.ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



శ్రీకాళహస్తి పట్టణ పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు తెలుగు భాషా వికాసానికి దోహదపడే పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు మాట్లాడుతూ, "తెలుగు వెలగాలి తెలుగు నేల వర్ధిల్లాలి" అని ఆకాంక్షించారు. మాతృభాష పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఇతర భాషల్లో కూడా నిష్ణాతులవచ్చని, ప్రభుత్వ ఉత్తర్వులు తప్పనిసరిగా తెలుగులోనే వెలువడాలని ఆయన కోరారు. వాడుక భాషలో రచన జరగాలన్న గిడుగు రామమూర్తి కృషివల్లే తెలుగు భాష సాధారణ ప్రజలకు చేరువైందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన.....మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి

- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ
- కూసుమంచి మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, జిపి భవనం ప్రారంభం
- పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి





**గాయత్రి వార్తలు:**
పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
మంత్రి శుక్రవారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హత్య తండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల, పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. హత్యతండా గ్రామానికి లింక్ కెనాల్ తో కలుపుకొని సుమారు 249 కోట్లు మంజూరు చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని, ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 3 కోట్ల 76 లక్షలు ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.లింగారంతండాలో 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నేడు ప్రారంభించామని అన్నారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి లింగారం తండా వరకు కోటి 28 లక్షలతో రోడ్డు మంజూరు చేసామని, ఈ పనులు వర్షాకాలం ముగిసే నాటికి టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ గ్రామానికి 46 లక్షల అంతర్గత సిసి రోడ్లు అందించామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.జీళ్ల చెరువు గ్రామంలో 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తు న్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో మంచి వర్షాలు కురిసాయని, వర్షాకాలం చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో సెప్టెంబర్ నెల నుంచి మళ్ళీ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించుకున్న లింగారంతండా గ్రామస్తులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో కొత్తగా వచ్చే కార్యవర్గం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి లింగారం తండ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మంత్రి చొరవతో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వేగంగా పడుతున్నాయని , లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ రెయిన్బో స్కూల్లో ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం



**గాయత్రి వార్తలు:**
మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళశాలలో జాతీయ క్రీడ, తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ మాట్లాడుతూ.. తెలుగు భాష ఔన్నత్యం, ప్రశస్థి, తెలుగు సాహిత్యాన్ని వ్యవహారిక భాషలో రాయడానికి గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేసినట్లు కొనియాడారు. ఆటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ అహ్మద్ ఎర్షాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు 585 మార్కులుసాధిస్తే 50% ఫీజు రాయితీ ఇస్తానని తన జన్మదినం సందర్భంగా కరస్పాడెంట్ ప్రకటించారు. జీవితంలో ఎదుగుదలకు ప్రధానంగా క్రమశిక్షణతో కూడిన అలవాట్లే ఉన్నతులుగా ఎదగటానికి దోహదపడతాయన్నారు. ఆదర్శవంతుల జీవితాలను గ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎన్ని కష్టాలు వచ్చినా పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా టీచర్లు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, జహ్నవి పాపారావు, కుమారి, పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోలా ఆనంద్ ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ, రాష్ట్ర నేతలకు సత్కారం



**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:**
విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర పదాధికారులతో సంస్థాగత కార్యశీల సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివ్ ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌లను కలంకారి వస్త్రాలతో సత్కరించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా అధ్యక్షులు, పదాధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు.... .మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు వినియోగించాలి
- పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుంది
- కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి





**గాయత్రి వార్తలు:**
ప్రమాదాల నివారణ కొరకు కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి (80) మంది లబ్ధిదారులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ....కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..80 మంది గౌడ సోదరులకు కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో గౌడ సోదరులు అనేక మార్లు కల్లు తీసే సమయంలో ప్రమాదాలకు గురై కాళ్ళు, చేతులు విరగటం, మరణించిన దుర్ఘటనలు సంభవించాయని, చిన్నతనం నుంచి జగిత్యాల జిల్లాలో పెరిగిన తాను ఇటువంటి సంఘటనలు చూశానని అన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి తయారు చేసిన కాటమయ్య రక్షక కిట్లు కల్లు గీత కార్మికులు పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రమాదాల నుంచి బయటపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట తిరుపతి మార్గంలో స్పీడ్ బ్రేకర్



**రేణిగుంట, గాయత్రి వార్తలు :**
రేణిగుంట- తిరుపతి మార్గంలో ఇటీవల వేసిన కొత్త తారు రహదారి పై సిఆర్ఎస్ హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ స్థానికులను ఇబ్బందులకు గురి చేసింది. ఎటువంటి గుర్తులు లేకపోవడంతో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై నుండి పడిపోవటంతో తీవ్రంగా గాయాలయ్యారు. విషయం తెలుసుకున్న రేణిగుంట సర్పంచ్ నగేశం వెంటనే సిఆర్ఎస్ అధికారులతో మాట్లాడి స్పీడ్ బ్రేకర్‌కు తెలుపు-పసుపు రంగులు వేయించేలా చర్యలు తీసుకున్నారు. ఈ చర్యతో రహదారి ప్రయాణికులు ఊపిరి పీల్చుకోగా, ప్రజల భద్రతపై అప్రమత్తంగా స్పందించినందుకు సర్పంచ్ నగేశం ను పలువురు ప్రశంసిస్తున్నారు.